www.aksharadarbar.com
శుక్రవారం 15, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :40 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

ప్రధాని మోడీ రోడ్ షో

అక్షర దర్బార్, హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం రాష్ట్రానికి చేరుకున్నారు. హైదరాబాద్ నగరంలోని మల్కాజ్ గిరి నియోజకవర్గంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. మీర్జా లగూడ నుంచి మల్కాజ్ గిరి వరకు రోడ్ షో కొనసాగింది. విజయ్ సంకల్ప్ పేరుతో ఈ రోడ్ షోను నిర్వహించారు. ఈ రోడ్ షోలో బీజేపీ మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రోడ్ షో కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఆ ప్రాంతమంతా భారత్ మాతాకీ జై నినాదాలతో మారుమోగింది. ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ బీజేపీ శ్రేణులు నినదించారు. మోదీ రోడ్ షో సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

2 లో

కారులో కావ్య

చిచ్చు..!

బీఆర్ఎస్ లో ఎప్పుడూ లేని వింత పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు అధినేత కేసీఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా నడిచింది. ఆయన ఎవరికీ టిక్కెట్ ఇస్తే వారి గెలుపు కోసం కృషి చేయాల్సిందే. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓడిపోవడంతో రాజకీయ సమీకరణాలన్నీ మారిపోయాయి. అధినేతకు ఎదురు చెప్పడంతోపాటు పార్టీ పదవులను త్రున ప్రాయంగా వదిలేసి కాంగ్రెస్ లో చేరిపోతున్నారు. దీంతో కేసీఆర్ కు మింగుడు పడటం లేదు. వరంగల్ పార్లమెంట్ స్థానం విషయంలో అధినేత తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఈ స్థానంలో పోటీ చేసేందుకు సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ తోపాటు ఉద్యమకారులు ఆశిస్తున్నారు. కానీ, వరంగల్ ఎంపీ టిక్కెట్ కడియం కావ్యకు కేటాయించడంతో బీఆర్ఎస్ లో అసంతృప్త జ్వాలలు రగులుకున్నాయి. గురువారం ఉద్యమకారులు సమావేశమై కావ్య అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

—అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

- వరంగల్ ఎంపీ టిక్కెట్ కేటాయించడంపై తీవ్ర వ్యతిరేకత
- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ పసునూరి దయాకర్
- పార్టీ సభ్యత్వం లేని కావ్యకు టిక్కెట్ పై ఉద్యమకారుల అసంతృప్తి..
- బీఆర్ఎస్ వీడిన కీలక నేతలు
- ఇప్పటికే అరూరి బీజేపీలోకి.. కాంగ్రెస్ లోకి రాజయ్య
- గందరగోళంగా బీఆర్ఎస్ పార్లమెంట్ స్థానం..
- కావ్య అభ్యర్థిత్వంపై పునరాలోచన చేయాలని ఉద్యమకారుల డిమాండ్
- సొంత పార్టీలోనే నిరసన సెగలు

హైదరాబాదుకు రాష్ట్రపతి

స్వాగతం పలికిన గవర్నర్, ముఖ్యమంత్రి

అక్షర దర్బార్, హైదరాబాద్: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళీసై సౌందర్ రాజన్, సీఎస్ శాంతికుమారి, మంత్రులు, అధికారులు స్వాగతం పలికారు.

మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇది బీఆర్ ఎస్ లో భారీ కుదుపేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ కవిత అరెస్ట్ రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టించింది. గత కొద్ది రోజులుగా ఆమెను అరెస్టు చేస్తారని ప్రచారం జరిగినా.. నోటీసులకే పరిమితమైంది. అయితే, అందరూ కవిత అరెస్టు ఉండబోదని భావించారు. కానీ, ఈ విషయంలో బీజేపీ నేతలు సైతం తమ పార్టీపై గుర్రుగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో కవిత అరెస్టు చేయకపోవడాన్ని తప్పుపట్టారు. కానీ, శుక్రవారం అనూహ్యంగా హైదరాబాద్ లో కవిత ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహించడం.. అనంతరం అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించడం సంచలనంగా మారింది. కవిత నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. కవిత నివాసానికి మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ చేరుకున్నారు. దీంతో ఆమె నివాసం వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కవిత అరెస్టు పై బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తుండగా.. బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

—అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

- బీఆర్ఎస్ లో భారీ కుదుపు
- ఈడీ సోదాలతో రాజకీయ వర్గాల్లో కలకలం ..
- ఎమ్మెల్సీ కవితకు గతంలోనే నోటీసులు
- తాజాగా ఆమె నివాసంలో ఈడీ సోదాలు.. అనంతరం అరెస్ట్..
- హుటాహుటిన కవిత ఇంటికి కేటీఆర్, హరీశ్ రావు..
- కవిత నివాసం వద్ద ఉద్రిక్తత..
- భారీగా మోహరించిన బలగాలు..
- ఢిల్లీకి తరలింపు..

4

లిక్కర్ స్కామ్ లో

కవిత అరెస్ట్..

నేడే ఎలక్షన్ షెడ్యూల్

అక్షర దర్బార్, హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎలక్షన్ కమిషన్ శనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు విడుదల చేయనున్నది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను కూడా ప్రకటించనుంది. గత ఎన్నికలు ఏడు ఫేజులలో పూర్తి కాగా.. ఈ సారి వేసవి తీవ్రత దృష్ట్యా ఎన్ని దశల్లో ఉంటుందనే ఆసక్తి నెలకొన్నది.

కిలాడి దంపతుల

అరెస్టు

నిందితుల్లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్

పలువురిని మోసం చేసినట్లు వెల్లడి..

4

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కారులో కావ్య చిచ్చు..!

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

- వరంగల్ ఎంపీ టిక్కెట్ కేటాయించడంపై తీవ్ర వ్యతిరేకత
- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ పసునూరి దయాకర్
- పార్టీ సభ్యత్వం లేని కావ్యకు టిక్కెట్ పై ఉద్యమకారుల అసంతృప్తి..
- బీఆర్ఎస్ వీడిన కీలక నేతలు
- ఇప్పటికే అరూరి బీజేపీలోకి.. కాంగ్రెస్ లోకి రాజయ్య
- గందరగోళంగా బీఆర్ఎస్ పార్లమెంట్ స్థానం..
- కావ్య అభ్యర్థిత్వంపై పునరాలోచన చేయాలని ఉద్యమకారుల డిమాండ్
- సొంత పార్టీలోనే నిరసన సెగలు

త్వరలో లోకసభ ఎన్నికలషెడ్యూల్ విడుదల కానుండటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. ఇప్పటికే కొన్నిచోట్ల అభ్యర్థులను ప్రకటించగా.. మరికొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించలేదు. అయితే, బీఆర్ ఎస్ కు అభ్యర్థుల ప్రకటన విషయానికొచ్చే సరికే ట్విస్టుల మీద ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. షాకుల మీద షాకులు తగులుతున్నాయి. తనకొకటి తలిస్తే దైవమొక్కటి తలచినట్లు బీఆర్ ఎస్ అధినేత ఒకటి తలిస్తే మరొకటి జరుగుతున్నాయి. వరంగల్ పార్లమెంట్ స్థానానికి కడియం కావ్యను ప్రకటించడంతో సొంత పార్టీలో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పార్టీ లో సభ్యత్వం లేని ఆమెకు టిక్కెట్ ఎలా కేటాయిస్తారని ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు, కావ్యకు టిక్కెట్ కేటాయించడాన్ని నిరసిస్తూ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ బీఆర్ ఎస్ గుడ్ బై చెప్పేందుకు రెడీ అయ్యారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి కలవడంతో చర్చానీయాంశంగా మారింది.

టిక్కెట్ రేపిన చిచ్చు..

బీఆర్ ఎస్ లో ఎప్పుడూ లేని వింత పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా నడిచింది. ఆయన ఎవరికీ టిక్కెట్ ఇస్తే అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాల్సిందే. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ ఓడిపోవడంతో రాజకీయ సమీకరణాలన్నీ మారిపోయాయి. గులాబీ బాస్ ఎదురు చెప్పడంతోపాటు పార్టీ పదవులను తృణప్రాయంగా వదిలేసి కాంగ్రెస్ లో చేరిపోతున్నారు. దీంతో కేసీఆర్ కు మింగుడు పడటం లేదు. వరంగల్ పార్లమెంట్ స్థానం విషయంలో అధినేత తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఈ స్థానంలో పోటీ చేసేందుకు సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ తోపాటు ఉద్యమకారులు ఆశిస్తున్నారు. ఎప్పుడు అధినేత కేసీఆర్ వరంగల్ ఎంపీ టిక్కెట్ కడియం కావ్య కేటాయించడంతో బీఆర్ ఎస్ అసంతృప్త జ్వాలలు రగులుకున్నాయి. గురువారం ఉద్యమకారులు సమావేశం ఏర్పాటు చేసి కావ్య అభ్యర్థిత్వంపై అధిష్ఠానం పునరాలోచించాలని డిమాండ్ చేస్తున్నారు.



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్

కావ్యకు టిక్కెట్.. పార్టీ వీడిన కీలక నేతలు..

అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ ఎస్ పార్టీ రెండు స్థానాలకే పరిమితమైంది. అయితే, స్టేషన్ ఘన్ పూర్ లో సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని కడియం శ్రీహరికి టిక్కెట్ కేటాయించారు. ఈ స్థానం బీఆర్ ఎస్ కైవసం చేసుకున్నా.. కొంతకాలంగా రాజయ్య తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అయితే, పార్లమెంట్ ఎన్నికల్లోనైనా వరంగల్ ఎంపీగా అవకాశం ఇస్తారని భావించారు. అధిష్ఠానం ఆ దిశగా ఆలోచన చేయకపోవడంతో ఆయన కాంగ్రెస్ లో చేరేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బీఆర్ ఎస్ రాజీనామా చేశారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కూడా కలిశారు. అంతేకాకుండా, బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ కూడా వరంగల్ ఎంపీ టిక్కెట్ ఆశించారు. ఆయన ఇస్తారని ఒకానొక దశలో చర్చ జరిగింది. తెరపై కావ్య పేరు రావడంతో ఆయన మనస్థాపంతో పార్టీ వీడి బీజేపీలో చేరారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కూడా టిక్కెట్ ఆశించారు. ఆయనకు కాకుండా కడియం కావ్య అభ్యర్థత్వం ఖరారు చేయడంతో శుక్రవారం ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. త్వరలో ఆయన కాంగ్రెస్ లో చేరనున్నారు. పార్లమెంట్ పరిధిలోకి వచ్చే వర్ధన్నపేట నియోజకవర్గంలోని బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరారు. దీంతో కడియం కావ్యకు పార్లమెంట్ ఎన్నికల్లో ముళ్ల బాటే అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలను ఒకతాటిపై తేవడం అంతా ఆషామాషీ కాదంటున్నారు.

ఉద్యమకారుల మండిపాటు...

బీఆర్ ఎస్ అధిష్ఠానం కడియం కావ్య కు టిక్కెట్ కేటాయించడంపై ఉద్యమనేతలు మండిపడుతున్నారు.

బీఆర్ ఎస్ టిక్కెట్ ఆశావహులు, ఉద్యమకారుల భేటీ అయ్యారు. బీఆర్ ఎస్ అధిష్ఠాన నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మాజీ కార్పొరేటర్లు, బీఆర్ ఎస్ నేతలు, చింతల యాదగిరి, బోడ డిన్న, జోరిక రమేష్, బండి రజినీకుమార్, బొల్లికొండ వీరేందర్, బుద్దే వెంకన్న, పొలపల్లి రామ్మూర్తి మాట్లాడుతూ కడియం శ్రీహరి ఉద్యమంలో పాల్గొన లేదని, కావ్య కనీసం పార్టీ సభ్యత్వం లేదని అలాంటి వారికి టిక్కెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఉద్యమకారులకే టిక్కెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ ఎస్ అధినేత కడియం శ్రీహరి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తలొగ్గి ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. కడియం కుట్రలకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, అరూరి రమేశ్ బలి అయ్యారని, వారు పార్టీ వీడి వెళ్లిపోయారని ఆరోపించారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ ను కూడా కడియం బలి చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా కేసీఆర్ పునరాలోచించాలని, లేకపోతే ఉమ్మడి జిల్లాలో బీఆర్ ఎస్ ఉనికి ప్రశ్నార్థకమవుతుందన్నారు.

అరూరి మనస్తాపం..

బీఆర్ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో దిగాలని యోచించారు. ఈ విషయం బీఆర్ ఎస్ అధిష్ఠానం దృష్టిలో కూడా ఉంది. అయితే, బీఆర్ ఎస్ అధినేత కడియం కావ్య పేరు సైతం పరిశీలనలోకి తీసుకోవడంతో అరూరి మనస్తాపం చెందారు. పార్టీలో సరైన గుర్తింపులేదని భావించి పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో బీఆర్ ఎస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని టిక్కెట్ కేటాయిస్తామని తొందరపడి నిర్ణయం తీసుకోవద్దని బుజ్జగించారు. రెండు, మూడు రోజులు సైలెంట్ గా ఉన్న అరూరి బీఆర్ ఎస్ అధిష్ఠానం తీరుతో నొచ్చుకున్నారు. మళ్లీ బీజేపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ క్రమంలో మీడియం సమావేశం ఏర్పాటు చేయగా.. నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అనంతరం బీఆర్ ఎస్ అధినేతతో భేటీ అయిన అరూరి.. బీఆర్ ఎస్ నుంచి పోటీ చేయనని కుండబద్ధలు కొట్టినట్లు చెప్పారు.. దీంతో బీఆర్ ఎస్ అధిష్ఠానం కడియం కావ్య అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. కాగా, అరూరి రమేశ్ ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలను కలిశారు. శుక్రవారం బీజేపీలో చేరారు. బీజేపీ నుంచి వరంగల్ ఎంపీ బరిలో నిలవడం దాదాపు ఖాయమైనట్లేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

బీఆర్ఎస్ ప్రశ్నార్థకం..

బీఆర్ ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు. అలాంటి పార్టీలో టిక్కెట్ల చిచ్చు రాజుకున్నది. కొన్ని స్థానాల్లో టిక్కెట్ల కోసం పోటీ పడుతుండగా.. మరికొన్ని స్థానాల్లో డబ్బులు మేమే ఇస్తాం.. ప్రచారం మేమే చేస్తామన్నా.. ఎవరూ ముందుకు రాకపోవడం బీఆర్ ఎస్ ధీనస్థితికి అద్దం పడుతున్నది. ఒక వేళ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ ఎస్ ఒక్క సీటు కూడా గెలువకపోతే.. భవిష్యత్ గులాబీ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారనున్నది. క్యాడర్ చేజారిపోయి పార్టీలో ఆ నలుగురే మిగిలిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని రాజకీయా విశ్లేషకులు పేర్కొంటున్నారు. పదేళ్లు అధికారం అనుభవించిన బీఆర్ ఎస్.. కనీసం కార్యకర్తలకు గుర్తింపు నివ్వకపోవడం.. ఉద్యమకారులను దగ్గరక రానివ్వకపోవడంతో ఇప్పుడు పార్టీ కోసం పనిచేసేవారే కరువైయ్యే పరిస్థితి తలెత్తింది. ఇప్పుడే ఇలా ఉంటే బీఆర్ ఎస్ భవిష్యత్ ఏంటా అనేది.. అంతుచిక్కని ప్రశ్న..

ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పెల్లి రఘువీరా రెడ్డి

- త్వరలోనే అమల్లోకి మరో స్కీం
- కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షుడు పెల్లి రఘువీరారెడ్డి

అక్షర దర్బార్, మరిపెడ: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో ఐదింటిని వందరోజుల్లోనే అమలు చేశామని, మరో పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షుడు పెల్లి రఘువీరారెడ్డి అన్నారు. మరిపెడ మండలంలోని మూలమరితండా గ్రామపంచాయతీ శివారు వాంకుడోత్ తండాలో ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు చెప్పేవన్నీ అబద్దాలని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలతో మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. రూ 500కే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని అన్నారు. ఇప్పటికే ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెహ్రూ నాయక్, రవి, భూక్య వెంకన్న, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కాన్వాయ్
నంబర్ ప్లేట్ల మార్పు

అక్షర దర్బార్, హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ లోని వాహనాల నెంబరు ప్లేట్లు మారాయి. టీఎస్ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను సెక్యూరిటీ సిబ్బంది తొలగించి టీజీ పేరుతో ప్లేట్లను వాహనాలకు పెట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు భిన్నంగా టీఎస్ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్లు చేపట్టిందని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందరూ టీజీ పేరును ఉపయోగించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టీఎస్ స్థానంలో టీజీని మార్చింది.

నియామక పత్రాలను ఇస్తున్న జీఎం శ్రీనివాసరావు

సింగరేణిలో పనిచేయడం అదృష్టం

భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో ఉద్యోగం దొరకడం ఎంతో అదృష్టమని భూపాల పల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో 13 మంది సింగరేణి కార్మికుల వారసులకు కారుణ్య నియామక ఉద్యోగ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ క్రమశిక్షణతో పని చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం వెంకటయ్య, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ ,అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, డీజీఎం (సివిల్) రవి కుమార్, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, డీవైపీఎం శ్యాంప్రసాద్, రాజు, నాయకులు శ్రీనివాస్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

జనగామ డీటీపై దాడి హేయమైన చర్య

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్

అక్షర దర్బార్, హనుమకొండ: కుటుంబ తగాదాల కారణంగా జనగామ నాయబ్ తహసీల్దార్ (డిటి)పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ పేర్కొంది. జనగామ మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు ధరణి రిజిస్ట్రేషన్ విషయంలో అకారణంగా నాయబ్ తహసీల్దారును బాధ్యుడిని చేస్తూ ఆయనపై దాడికి దిగడాన్ని తీవ్రంగా ఖండించింది. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ అహ్మద్, అసోసియేట్ ప్రెసిడెంట్ బండి నాగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి విక్రమ్ కుమార్ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. తల్లి తన పేరుపై ఉన్న ఆస్తిని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ ద్వారా కూతురికి రిజిస్ట్రేషన్ చేసిందని, ఈ విషయంలో బాధ్యులుగా ఉన్న నాయబ్ తహసీల్దార్ జగన్ ధరణి చట్ట ప్రకారం, ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం స్లాట్ బుక్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కేవలం కుటుంబ తగాదాలను కార్యాలయం వరకు తీసుకొచ్చి అకారణంగా అధికారులను బద్నాం చేస్తూ దాడులకు దిగుతున్నారని అన్నారు. జనగామ ఘటనపై వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని దాడికి కారకులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తుందని తెలిపారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ అసోసియేషన్ ప్రతినిధులు

నిజాలు నిర్భయంగా రాస్తే దాడులా?

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నరేశ్ మాదిగ

అక్షర దర్బార్, మల్హర్ : ఇటీవల చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ప్రజా జ్యోతి దళిత రిపోర్టర్ పై ఇసుక మాఫియా, రేషన్ బియ్యం మాఫియా, గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ మలహర్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిజాన్ని నిర్భయంగా చెప్పడమే పాపమా, ప్రశ్నిస్తే చంపేస్తారా.. ఇది ప్రజాస్వామ్యమా.. మనం ప్రజాస్వామ్యంలోనే బతుకుతున్నామా అని ఆయన ప్రశ్నించారు. ప్రజా జ్యోతి దళిత రిపోర్టర్ కనుకుట్ల వెంకటేష్ పై దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

అక్షర దర్బార్, పరకాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 60 ఏళ్ల పైబడిన వయోవృద్ధులకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవల ద్వారా బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో వైద్యులు జె.కిషన్ రావు, టి.మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, శ్రీకాంత్, గంగాధర్, అరుణ్ కుమార్, సుమంత్, కేశోజు రమేష్, పోశాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

అక్షర దర్బార్, హనుమకొండ : హనుమకొండలోని జిల్లా కోర్టు సముదాయంలో శనివారం ఉదయం 10 గంటలకు జాతీయ లోక్ అదాలత్ ప్రారంభమవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ఒకటో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జె.ఉపేందర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం జిల్లా న్యాయ సేవాధికార సంస్థలోని న్యాయ సేవా సదన్ భవనంలో నిర్వహించబడుతుందన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మంచినీటి సరఫరాకు అన్ని ఏర్పాట్లు

- సమస్య ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవు
- విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఎంపీడీవో, 82 మంది కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : వేసవిలో మంచినీటి సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎక్కడైనా సమస్య ఏర్పడితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామల్లో నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఎక్కడైనా సమస్య వస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు బావులు, హ్యాండ్ పంప్స్, పైపులైను లీకేజీ మరమ్మతులకు, నూతన పైపులైన్ ఏర్పాటుకు రూ.3.91 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కొన్ని మండలాల్లో ఎంపీడీవోలు జాప్యం వహించారని కలెక్టర్ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో మంచినీటి సమస్య ఏర్పడితే సంబంధిత ఎంపీడీవో పూర్తి బాధ్యత ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన మలహర్ ఎంపీడీవోకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జెడ్పీ సీఈవోను ఆదేశించారు. శుక్రవారం వరకు 82 గ్రామ పంచాయతీల నివేదికలు ఇవ్వని కార్యదర్శులకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని ఎంపీడీవోలను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, సీపీవో శామ్యూల్, డీపీవో నారాయణరావు, ఉద్యానవన అధికారి సంజీవరావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

తహసీల్, ఎంపీడీవో భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : టేకుమట్ల మండల కేంద్రంలో రూ.3 కోట్ల నిధులతో చేపట్టిన తహసీల్దార్, , ఎంపీడీవో కార్యాలయాల భవన నిర్మాణ పనులకు శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన టేకుమట్ల మండల కేంద్రంలో మౌలిక వసతులు, కార్యాలయాల భవన సముదాయము అందుబాటులో ఉన్నప్పుడే ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. టేకుమట్ల నుంచి వయా సుబ్బక్కపల్లి నవాబుపేట్ వరకు డబుల్ బీటీ రోడ్డు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. మానేరుపై నిలిచిపోయిన కలికోట బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయిస్తానని అన్నారు. బూర్నపల్లి– కిష్టంపేట మధ్య మానేరుపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల అభివృద్ధికి రూ.5 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, ఎంపీపీ మల్లారెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిల్, పీఆర్ డీఈ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు కోటగిరి సతీష్ గౌడ్, బంద శ్రీకాంత్ పాల్గొన్నారు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

లిక్కర్ స్కామ్ లో
కవిత అరెస్ట్..

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి ః మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇది బీఆర్ ఎస్ లో భారీ కుదుపేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటు న్నారు. పార్లమెంట్ ఎన్నికలవేళ కవిత అరెస్ట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టించింది. గత కొద్ది రోజులుగా ఆమెను అరెస్టు చేస్తారని ప్రచారం జరిగినా.. నోటీసులకే పరిమితమైంది. అయితే, అందరూ కవిత అరెస్టు ఉండబోదని భావించారు. కానీ, ఈ విషయంలో బీజేపీ నేతలు సైతం తమ పార్టీపై గుర్రుగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో కవిత అరెస్టు చేయకపోవడాన్ని తప్పుపట్టారు. కానీ, శుక్రవారం అనూహ్యంగా హైదరాబాద్ లో కవిత ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహించడం.. అనంతరం అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించడం సంచలనంగా మారింది. కవిత నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. కవిత నివాసానికి మాజీ మంత్రులు హరీశ్రావు, కేటీఆర్లు చేరుకు న్నారు. దీంతో ఆమె నివాసం దగ్గర పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. కవిత అరెస్టు పై బీఆర్ ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తుండగా.. బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఈడీ, ఐటీ అధికారులు సంయుక్తంగా సోదాలు నిర్వహిం చారు. బంజారాహిల్స్లోని ఆమె నివాసంలో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ జాయింట్డైరెక్టర్ఆధ్వర్యంలో ఇద్దరు మహిళా అధికారులు సహా 8 మంది అధికారుల బృందం, ఐటీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేశారు. సోదాల సందర్భంగా ఇంట్లో ఉన్న అందరి వద్ద సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఈడీ అధికారులు, పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. కవిత వాంగ్మూలం నమోదు చేశారు. అంత కుముందు దాడుల నేపథ్యంలో బీఆర్ఎస్ లీగల్ కన్వీనర్ సోమ భరత్, లాయర్లు కవిత నివాసానికి చేరుకోగా, అధికా రులు ఆమె ఇంట్లోకి ఎవరినీ అనుమతించ లేదు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కవిత నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

- బీఆర్ ఎస్ లో భారీ కుదుపు
- ఈడీ సోదాలతో రాజకీయ వర్గాల్లో కలకలం ..
- ఎమ్మెల్సీ కవితకు గతంలోనే నోటీసులు
- తాజాగా ఆమె నివాసంలో ఈడీ సోదాలు.. అనంతరం అరెస్ట్..
- హుటాహుటిన కవిత ఇంటికి కేటీఆర్, హరీశ్ రావు..
- కవిత నివాసం వద్ద ఉద్రిక్తత..
- భారీగా మోహరించిన బలగాలు..
- ఢిల్లీకి తరలింపు..
- బీఆర్ఎస్ శ్రేణుల నిరసన.. బీజేపీ శ్రేణుల హర్షం..

కీలక పరిణామం..

వాస్తవానికి కవితను ఏ క్షణమైనా అరెస్ట్ చేస్తారని మధ్యాహ్నం నుంచే టాక్ నడుస్తూ వచ్చింది. కవిత ఇంట్లో అధికారుల సోదాలు.. ఇంటి బయట పోలీసులు భారీగా మోహరించడంతోనే కీలక పరిణామమే జరుగుతుందని అందరూ ఊహించారు. దీనికి తోడు కవిత, ఆమె భర్త అనిల్.. సహాయకుల ఫోన్లు మొత్తం 16 ఫోన్లను స్వాధీనం చేసుకోవడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. అయితే.. తనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత వేసిన పిటిషన్ మార్చి19న విచారణ ఉండటంతో.. అంతవ రకూ ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోవని బీఆర్ఎస్ వర్గాలు ధీమాతోనే ఉన్నాయి. అయితే ఉన్నట్టుండి ఢిల్లీ నుంచి ఏక కాలంలో ఈడీ, ఐటీ అధికారులు తనిఖీలు చేయడంతో ఒక్కసారిగా బీఆర్ఎస్ ఉలిక్కిపడింది. దీనిపై బీఆర్ఎస్ ఎలా రియాక్ట్ అవుతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో ఢిల్లీ వేదికగా ఈడీ విచారణ జరి గినప్పుడే అరెస్ట్ చేయాల్సింది, ఆలస్యమైందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. బీజేపీ నేతలు మాత్రం కచ్చితంగా అరెస్టు ఉంటుందన్నట్లుగా చెబుతూ వస్తున్నారు. ఆమె అరెస్టుతో సంబురాలు చేసుకుంటున్నారు.

సుప్రీం కోర్టు ను ఆశ్రయించిన కవిత..

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్లీ మద్యం కుంభకోణం కేసులో విచారణకు రావాల్సిందిగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ గతంలో జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మహిళల విచారణలో సీఆర్పీసీ నిబంధ నలు పాటించడం లేదని ఆరోపిస్తూ కవిత సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. తనపై ఈడీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలివ్వాలని అందులో కోరారు. ఈ పిటిషన్పై సర్వోన్నత న్యాయస్థానం ఇప్పటికే పలుమార్లు విచారించింది. నేడూ విచారణకు రాగా, ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. ఇంతలోనే ఈడీ, ఐటీ అధికారులు సంయుక్తంగా దాడులు చేయడం గమనార్హం.

కవిత నివాసానికి చేరుకున్న కేటీఆర్, హరీశ్ రావు

కవిత అరెస్ట్ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆమె నివాసా నికి చేరుకున్నారు. ఆయన వెంట మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు పలువురు కీలక నేతలు ఉన్నారు. అయితే ఎవరినీ నివాసంలోకి రాకుండా ఈడీ, ఐడీ అధికారులు అడ్డుకున్నారు. భారీ భద్రతను మోహరించినప్పటికీ పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు కవిత నివాసానికి చేరుకుంటు న్నాయి. కవిత అరెస్ట్ విషయం తెలుసుకున్న గులాబీ పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కవిత అరెస్ట్ అక్ర మమంటూ మండిపడుతున్నారు. లోక్సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ను దెబ్బకొట్టేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు కవిత తరపు అడ్వొకేట్ సోమ భరత్ ను కూడా లోపలికి అనుమతించ లేదు. ఈడీ తీరును బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఎన్నికల వేళ కేసీఆర్ ను దెబ్బతీసేందుకే ఈ తరహా అరెస్టుకు దిగారని ఆరోపిస్తున్నారు. మోదీకి వ్యతిరే కంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు.

ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

ఇదిలా ఉండగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్తో ఆ పార్టీ ముఖ్య నేతలు సమావేశమయ్యారు. కేటీఆర్, హరీశ్రావు, సంతోష్ కుమార్, ప్రశాంత్ రెడ్డిలు ఆయనతో భేటీ అయ్యారు. కవిత ఇంట్లో ఈడీ, ఐటీ అధికారుల సోదాల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది.

ఢిల్లికి తరలింపు..!

మరోవైపు కవితను ఢిల్లీకి తరలించేందుకు ఈడీ అధికా రులు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఫ్లైట్ టికెట్లను బుకింగ్ చేసినట్లు సమాచారం అందుతుంది. ఇవాళ రాత్రి 08.45 నిమిషాలకు విమానంలో ఢిల్లీకి తరలించనున్నట్లు తెలుస్తోంది.

ఉలిక్కి పడ్డ బీఆర్ ఎస్ శ్రేణులు..

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో ఆ పార్టీ శ్రేణులు ఒక్కసారిగా ఉలిక్కిప డ్డాయి. ఢిల్లీ లిక్కర్ స్కాములో అరెస్టును వ్యతిరేకిస్తూ ఆ పార్టీ శ్రేణులు రోడ్లపైకి వచ్చాయి. పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కవిత నివాసానికి చేరుకుని నిరసనకు దిగారు. కేంద్ర ప్రభుత్వానికి, ఈడీకి వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు.

కిలాడి దంపతుల అరెస్టు

నిందితుల్లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్

అక్షర దర్బార్, హనుమకొండ: మోసం చేసి పలువురి నుంచి డబ్బు గుంజిన కిలాడి దంపతులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో ఆర్మడ్ రిజర్వు హెడ్ కానిస్టేబుల్ ఉన్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. భూపాలపల్లి జిల్లా ఆర్మ డ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎండీ ఖాసిం తన భార్య సహిదాతో కలిసి హనుమకొండ జిల్లాలో మోసాలకు పాల్పడ్డారు. ధర్మసాగర్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన ఓ.లక్ష్మి నుంచి 2019లో హనుమకొండ గోపాల్ పూర్ లో ఇతరుల ఇంటిని తమదిగా చూపి అడ్వాన్సు రూ.50 వేలు తీసుకు న్నారు. ఆ తర్వాత మరో రూ 3.50 లక్షలు పొందారు. కొద్ది రోజులు గడిచాక బాధితురాలు లక్ష్మికి వాస్తవం తెలిసి హెడ్ కానిస్టేబుల్ ఖాసింను తన డబ్బులు తిరిగి ఇవ్వాల్సిందిగా వేడుకుంది. ఇవ్వకపోవడంతో చివరకు లక్ష్మి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కలిసింది. సీపీ ఆదేశాలతో సుబేదారి పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ఖాసింను అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. గోపాల్ పూర్ లోనే కాకుండా హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఖాసిం తన భార్యతో కలిసి ప్రజలను మోసం చేసి రూ.లక్షలు, బంగారం గుంజినట్లు గుర్తించారు. దీంతో సుబేదారి పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ఖాసింతో పాటు ఆయన భార్య సహిదాను శుక్రవారం రాత్రి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచగా రిమాండ్ కు తరలించారు.

ఆర్టీసీ బస్సు, డీసీఎం ఢీ

- ఐదుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు
- క్షతగాత్రులను వంద పడకల ఆస్పత్రికి తరలింపు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి– కాటారం జాతీయ రహదారిపై మల్లంపల్లి క్రాస్ సమీపంలో ఆర్టీసీ బస్సు, డీసీఎం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్, నలుగురు మహిళా ప్రయాణికులకు తీవ్ర గాయాలయాలు కాగా, మరో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. భూపాలపల్లి డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు రెడ్డిపల్లి నుంచి భూపాలపల్లికి 43 మంది ప్రయా ణికులతో వస్తోంది. ఈ క్రమంలో మల్లంపల్లి క్రాస్ సమీపంలో ఎదురుగా వస్తున్న డీసీఎం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ బండి శ్రీనివాస్, ఆదివారంపేటకు చెందిన ఆకుతూరి సమ్మక్క, కాటారం మండలం ములుగుపల్లికి చెందిన సంధ్యారాణి ,బొప్పారం గ్రామానికి చెందిన లక్ష్మి, కాటారం మండల కేంద్రానికి చెందిన రాజేశ్వరి తీవ్రంగా గాయపడ్డారు. మరో ఆరుగురు ప్రయాణికులు స్వల్పంగా గాయప డ్డారు. ఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను జిల్లా కేంద్రంలోని వంద పడకల

ధ్వంసమైన ఆర్టీసీ బస్సు

ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే

రోడ్డు ప్రమాదంలో గాయపడి వంద పడకల ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే ఆదేశించారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులను కలిసిన కడియం కావ్య

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : హన్మకొండ జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి దంపతులను శుక్రవారం వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవలే పార్టీ అధిష్టానం కడియం కావ్య పేరును ప్రకటించిన విషయం విధితమే. రానున్న ఎన్నిక ల్లో భూపాలపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీకి కృషి చేయాలని గండ్ర దంపతులను కావ్య ఈ సందర్భంగా కోరారు.

మంత్రి సురేఖను కలిసిన గ్రేటర్ కమిషనర్

అక్షర దర్బార్, వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరే షన్ (జీడబ్ల్యుఎంసీ) కమిషనర్ గా నియమితులైన అశ్విని తానాజీ వాకడే శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర అటవీ, పర్యా వరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రగతికి కార్పొరేషన్ చేపడుతున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న ప్రణాళికలను కమిషనర్ మంత్రికి వివరిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ కు మంత్రి సురేఖ పలు సూచనలు చేశారు.